తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
మంగళవారం 05 మార్చి 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కొమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

# బాధతో వచ్చే ఫిర్యాదులకు పరిష్కార మార్గాలు చూపాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి, మార్చి 4,( ప్రజా జ్యోతి )** ఎంతో బాధ, ఆవేదనతో వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఫిర్యాదీదారులను ప్రేమ, ఆప్యాయతతో పలకరించి వారి సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి 72 వినతులను స్వీకరించారు. ఇందులో భూ సమస్యలకు సంబంచించి 35 ఇళ్లకు సంబంధించి 7, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి 13 వినతులు వచ్చాయి. అదేవిధంగా ఉద్యోగాల కోసం 5, పోలిసు , మునిసిపాలిటీ శాఖలకు సంబంధించి 3 చొప్పున, గిరిజన సంక్షేమం, మద్య నిషేధం, డీఆర్డీ ఓ, లీడ్ బ్యాంక్ లకు సంబంధించి ఒక్కొక వినతిని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ కొలతలు, ధరణి, భూ సమస్యలకు సంబంధించి అధికంగా వినతులు వస్తున్నాయని, మండల , డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి తక్షణమే పరిష్కరించాలని, వాజ్యానికి సంబంధించిన సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని అంతేగాని తరచూ అదే సమస్యలకు ప్రజావాణికి వచ్చేలా చేయరాదని హితవు చెప్పారు. పిల్లలు తమ సంరక్షణ చూడడంలేదని, బ్యాంకు లోన్ మంజూరు చేయాలని, స్కూటీ కావాలని దివ్యంగులు వినతిపత్రాలు సమర్పించగా తగు చర్యకై జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బావయ్యకు, చేపల పెంపకం కోసం పాంపాండ్ ఏర్పాటుకు ఋణం మంజూరు చేయాలని వచ్చిన వినతిని మత్స్య శాఖ సహాయ సంచాలకులు వరదారెడ్డి కి తగు చర్యకై అందజేశారు. ఇంకా వ్యవసాయ, మార్కెటింగ్, , మెప్మా, పంచాయతీ రాజ్, మధ్య నిషేధం, మునిసిపాలిటీ తదితర శాఖలకు సంబంధించి వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ సత్వరమే తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ చందర్ నాయక్, జిల్లా అధికారులు, రాజారామ్, దయానంద్, శ్రీనివాస్, సింహ రావు, సురేందర్ కుమార్, శ్రీధర్ రెడ్డి, భార్గవ్ సుధీర్, కలెక్టరేట్ ఏ.ఓ. మసూరి అహ్మద్ ఏతదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్‌లో మహిళలకు అన్యాయం

**రిజర్వేషన్‌లో మహిళలకు జరుగుతున్న అన్యాయం పై ఈ నెల ఎనిమిదో తేదీన ధర్నా చౌక్ లో నిరసన**

**కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వని ప్రధాని పెద్దన్న ఎలా అవుతారు**

**ప్రజాప్రతినిధుల విషయమై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము.. ఓటుకు నోటు కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేసును కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేయాలి**

**సోనియాను బలిదేవత అన్న సీఎం ఇవాళ సోనియా, రాహుల్ ను తెలంగాణ నుంచి పోటీకి ఆహ్వానిస్తున్నారని ఎద్దేవా**

**ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీవ్ర అన్యాయం. ప్రభుత్వం కొత్తగా జీవో నంబర్-3ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి.**

**ఈనెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం రోజున ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్లతో ధర్నాలో పాల్గొంటాం**

**నిజామాబాద్ మార్చ్ 4:( ప్రజా జ్యోతి )**



33 శాతం రావాల్సిన రిజర్వేషన్ పూర్తిగా వెనక్కి పోయింది. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందిలి ఒక్క రూపాయి ఇవ్వని మోడీ పెద్దన్న ఎలా అవుతాడు ఎమ్మెల్సీ కవిత. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల ఎనిమిదో తేదీన ధర్నా చౌక్ లో నిరసన వ్యక్తం చేయనున్నట్లు కవిత ప్రకటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపనున్నట్లు తెలిపారు. మార్చ్ ఎనిమిదో తేదీన జరిగిన ధర్నాకు మిగతా వాళ్లు కూడా కలిసి రావాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఇస్తున్న ఉద్యోగ నియామకాలు అన్నీ కేసీఆర్ చేపట్టినవేనని

మిగతా2లో..

# గృహా జ్యోతి పథకాన్ని ప్రారంబించి బోధన్ ఎమ్మెల్యే

**బోధన్ 3మర్చ్ (ప్రజా జ్యోతి )**



భోధన్ మున్సిపాల్ పరిదిలొని 25 వర్డు లొ గృహాజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చినటువంటీ ఆరు గ్యారెంటిలలో ఇప్పటికే కొన్నిటిని అమలు చేయగా దానిలో భాగంగానే నేడు గృహజ్యోతీ పథకాన్ని ప్రారంభించామని అన్నారు.గత పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజులలోనే హామీల అమలుకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు,500 లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేసిందని అన్నారు.త్వరలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను కూడా ఇస్తామని అన్నారు.

# జోరుగా కొనసాగుతన్న ఇసుక అక్రమ రావణ

**బోధన్ 3మర్చ్ (ప్రజా జ్యోతి )**



మండలం మంజీరా పరివాహక ప్రాంతాలైన హుంస, మందర్నా, ఖాజాపూర్ ,తగ్గేల్లి సమీపంలోని మంజీరా నది నుండి ప్రతి రోజు ట్రాలీ ఆటోలు,ట్రాక్టర్ల పై ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుంది. ఖాజాపూర్ నుంచి సాలురా, నాగంపల్లి మీదుగా ట్రాలీ ఆటోలు, ట్రాక్టర్ల పై బోధన్ కు ఇసుకను రవాణా చేస్తున్నారు. పోలీసులకు సమాచారం అందించినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాలీ ఆటోల,ట్రాక్టర్ల అధిక స్పీడ్ తో ప్రయాణికులు భయంతో గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రిజర్వేషన్‌లో మహిళలకు అన్యాయం




**(మొదటిపేజీ తరువాయి..)**
రేవంత్ సర్కార్ ఇచ్చిన నోటిఫికేషన్ డీఎస్సీ మాత్రమేనని చెప్పారు. గురుకుల నియామకాలను ఆరోహణా క్రమంలో నింపడం సరికాదని అన్నారు. తన నివాసంలో మీడియాతో కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం కొత్తగా జీవో నంబర్-3ను తీసుకొచ్చింది. ఈ జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. దీనికి నిరసనగా ఈనెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం రోజున ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్లతో ధర్నాలో పాల్గొంటాం. నిరసన కార్యక్రమాలు చేపడతాం. మహిళలకు, అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోంది. 33 శాతం రావాల్సిన రిజర్వేషన్ పూర్తిగా వెనక్కి పోయింది. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. గురుకులాల ఉద్యోగాల నియామకాల్లో మహిళలకు కేవలం 12 శాతం ఉద్యోగాలు మాత్రమే వచ్చాయని చాలా మంది మహిళలకు అన్యాయం జరిగినందున జీఓ నంబర్ 3ను తక్షణమే రద్దు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల రిజర్వేషన్ల విషయంలో ఆడబిడ్డలకు అన్యాయం చేయవద్దని గతంలోనే కోరామని, 626 ఉద్యోగాల్లో కేవలం 77 మాత్రమే ఆడబిడ్డలకు వచ్చాయన్నారు. 33 శాతానికి పైగా ఆడబిడ్డలకు ఉద్యోగాలు రావాల్సింది.. పోయి 12 శాతం మాత్రమే వస్తున్నాయని కవిత ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం హైకోర్టులో కేసు వేసిందని, మహిళలకు అన్యాయం చేయబోమని కేసీఆర్ అప్పీలుకు వెళ్లారని గుర్తు చేశారు ఎమ్మెల్సీ కవిత. ప్రధాని నరేంద్ర మోదీని పెద్దన్న అని సంభోదించిన సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటరిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ పెద్దన్న ఎలా అవుతాడో చెప్పాలన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి ముద్దాయిగా ఉన్నారని, కేసును కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేయాలన్నారు కవిత. సోనియాను బలిదేవత అన్న సీఎం ఇవాళ సోనియా, రాహుల్ ను పోటీకి ఆహ్వానిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని గుర్తు పెట్టుకొని ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఓటర్లకు కవిత పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ సభలో ప్రధాని మోదీని రేవంత్ పెద్దన్న అని సంభోదించారు. దీంతో, బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని అర్థం అవుతుంది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ.. ఎలా పెద్దన్న అవుతాడని ప్రశ్నించారు. ఇదే సమయంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీరు ఇవ్వకుండా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని కవిత మండిపడ్డారు. పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నీళ్లు ఇచ్చే ఆస్కారం ఉండి ఇవ్వకపోవడం రైతులపై కక్ష సాధింపు మాత్రమేనని కవిత కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.

# సుంకేట్ గ్రామానికి అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధుల వరద

## సుంకేట్ గ్రామంలో సి.సి. రోడ్డు పనులు ప్రారంభం

**మోర్తాడ్ మార్చ్ 04**
**ప్రజా జ్యోతి ప్రతినిధి షేక్ హుస్సేన్**
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని సుంకేట్ గ్రామంలో సోమవారం రోజున సి.సి. రోడ్డు పనులను ప్రారంభమయ్యాయి. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కృషి వల్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ . నుండి సుంకేట్ గ్రామానికి అంతర్గత రోడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలతో సి.సి. రోడ్లు మంజూరైనట్లు మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు తెలిపారు. సుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల సంతోష్. సాయి రెడ్డి. సుధీర్. ఆకుల రాజేశ్వర్. ఏనుగు రాజేశ్వర్. ఏనుగు మల్లేష్. బద్దం రఘుపతి రెడ్డి. గోధూర్ నర్సయ్య. మోర్తాడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సునీల్ కుమార్



రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆర్.అండ్.బి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అట్టి సి.సి. రోడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. సుంకేట్ గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తరపున తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కు. ముత్యాల సునీల్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. మోర్తాడ్ తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో తిరుమల భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అంతర్గత రోడ్ల పనులను అధికారులు, సుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సుంకేట్ వి.డి.సి. సిబ్బంది మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం





**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 04**
మాక్లూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ అధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడాలన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమ నాయకుడు మా యొక్క నాయకుడిపై ఇకముందు నోరు జారితే కబర్దర్ అంటూ తెలిపారు.తెలంగాణ ఉద్యమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ ప్రజలు ఊరుకోరని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, పంచాయతీ రాజ్ సంఘటన అధ్యక్షుడు గంగాధర్ గౌడ్,ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్,సింగిల్ విండో చైర్మెన్ బురోళ్ళ అశోక్,మట్ట రాము,ఆరిఫ్,జైల్ సింగ్,సలీం,డాక్టర్ గంగాధర్, చామంతుల శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 04**
మాక్లూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,జడ్పి చైర్మెన్ విఠల్ రావు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేద వారి ఆడ పిల్లల పెళ్లి కోసం ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు.పేదవారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వాలు మారినా పథకాలు ఆగవని ఈ సందర్భంగా తెలిపారు.ప్రభుత్వ పథకాల కోసం ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్,నాయకులు పీర్ సింగ్,తహశీల్దార్ షబ్బీర్,ఎంపిడిఓ క్రాంతి,ఎంపీఓ శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,వైస్ ఎంపీపీ సుక్కి సుజాత,బీజేపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి బీజేపీ లోకి చేరిన పలు డివిజన్ల కార్పొరేటర్లు

***ఇందూర్ పట్టణం ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో***

***17వ డివిజన్ కార్పొరేటర్ సబితా రాజ్***

***.37వ డివిజన్ కార్పొరేటర్ ఉమారాణి ముత్యాలు,***

***40 వ డివిజన్, మాజీ కార్పొరేటర్ మాయవారి సాయిరామ్,***

**మాయవార్ సంతోష్, నిజామాబాద్ మార్చ్ 4:( ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ నగరంలో ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు బిజెపి పార్టీ కండువ కప్పి ఆహ్వానించడం జరిగింది,ఈ సందర్బంగా ధన్ పాల్ గారు మాట్లాడుతు బిఆర్ఎస్ బానిస సంకెళ్లు తెంచుకొని, నరేంద్రమోడీ గారి నాయకత్వంలో వికసిస్తున్న భారతదేశం దేశం అభివృద్ధి లో భాగస్వాములు కావాలని అన్నారు, దేశం మొత్తం రామ నామ జపం ఏవిదంగా అయితే జరుగుతుందో, ఆ బాల రాముని ప్రతిష్ట చేసిన మోడీ గారి పేరు కూడా దేశ ప్రజలందరూ జపం చేస్తున్నారని కేంద్రంలో మరో సారి మోడీ సర్కార్ కోసం దేశ ప్రజలందరూ రామున్ని వేడుకుంటున్నారని, కేంద్రంలో మన ఇందూర్ లొ ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా మరో సారి ఎగరడం పక్క అని ధీమా వ్యక్తం చేస్తూ, గత పదేళ్లుగా ఒక్క అవినీతి మచ్చలేని నాయకుడిగా సూపరిపాలన అందిస్తున్న మోడీ గారు,



అలాగే బిజెపి కేంద్ర నాయకత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి ఈ రోజు దేశం కాదు ప్రపంచం మొత్తం మోడీ వైపు భారతదేశం వైపు చూస్తున్నాయని, అటువంటి పార్టీ, మోడీ కి ఆకార్షితులై ఈ రోజు బిజెపి లొ చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలొ బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, బైకన్ మధు, నీచంగ్ కృష్ణ, ఆకుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, తదితరులు పాల్గొన్నారు

